ఎలగందల్ టైమ్స్
ప్రతి అక్షరం ప్రజల కోసం
26 May 2025 - Page 2

# తెలంగాణ పల్లె గొంతుక అన్నవరం

- **కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యుడు ప్రాసేన**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** నివాసం పట్టణమే అయినా నగర మకిలిని అంటించుకోకుండా స్వచ్ఛమైన పల్లె కవిగా జీవించడం, కవి అన్నవరం దేవేందర్ ప్రత్యేకత అని కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యుడు ప్రాసేన అన్నారు. కరీంనగర్ ఫిలిం భవన్‌లో కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం జరిగిన 'కవి సంధి' కార్యక్రమంలో ఆయన దేవేందర్ సాహిత్య కృషిని ప్రశంసించారు. తెలంగాణ పల్లె ప్రజల గొంతుకగా దేవేందర్ ను ఆయన అభివర్ణించారు. ఇంటి భాషలో కవిత్వాన్ని, వచనాన్ని సమర్థవంతంగా సృజిస్తూ తెలంగాణ మట్టి కవిగా దశాబ్దాల కీర్తిని గుర్తింపు పొందారన్నారు. ఒకనాడు హైదరాబాద్, విజయవాడ, వైజాగ్ లకే పరిమితమైన కేంద్ర సాహిత్య అకాడమీ కార్య కలాపాలను కరీంనగర్, మహబూబాబాద్, వరంగల్ లాంటి పట్టణాలకు విస్తరిస్తున్నామని ఆయన వెల్లడించారు. కవిగా, కాలమిస్టుగా, ఫ్రీ లాన్స్ జర్నలిస్టుగా దేవేందర్ బహుముఖ కృషిని గుర్తించి కేంద్ర సాహిత్య అకాడమీ ఆయన సాహిత్యం పై 'కవి సంధి' కార్యక్రమాన్ని కరీంనగర్ లో నిర్వహిస్తున్నదని ప్రసేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నలిమెల భాస్కర్, జూకంటి జగన్నాథం, నగునూరి శేఖర్, బొద్దుల లక్ష్మయ్య, బి వి ఎన్ స్వామి, గాజోజు నాగభూషణం, ఐలిక్యాల రాము, కల్లకుంట్ల రామకృష్ణ, విలాసాగరం రవీందర్, మెరుగు ప్రవీణ్, జనగాని యుగంధర్, నడిమెట్ల రామయ్య, బుర్ర తిరుపతి, దయ్యాల అనిల్ కుమార్, బొల్లం అఖిల్ కుమార్, నసీరుద్దీన్, గుండు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.





**కాలం చెక్కిన కవిని నేను: అన్నవరం**

నడిచి వచ్చిన కాలంలోని ఆటాపాటల పోరాటాల మట్టి ప్రజల ఆర్తి నుంచి తాను కవిగా నిలబడ్డానని ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ అన్నారు. మన్ను మనిషితత్వం పట్టుకొని మానవ పరిమళ సౌందర్యాన్ని పదులపరుచుకుంటేనే కవిత్వం కళకళలాడుతుంది. పదిలంగా కుండ చాచినట్టు, అందమైన చీర నేసినట్టు, కవి నిరంతరం రాస్తేనే చరిత్రగా నిలబడుతుందని ప్రముఖ ఆయన అన్నారు. ఆదివారం కరీంనగర్ ఫిలిం భవన్ లో కేంద్ర సాహిత్య అకాడమీ ఏర్పాటు చేసిన 'కవి సంధి' కార్యక్రమంలో ఆయన తన కవిత్వ జీవన యాత్రను వివరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యులు, ప్రఖ్యాత కవి ప్రసేన్ సమన్వయం చేస్తూ నిర్వహించారు. అన్నవరం మాట్లాడుతూ కవిత్వం ఎప్పుడైనా అట్టడుగు మనిషి కేంద్రంగా జనజీవన పోరాటంలో మెరుపు రవ్వగా సకల ఆధిపత్యాలకు ధిక్కార ఖడ్గం వలె రెపరెపలాడాలని అన్నారు. శనివారం మృతి చెందిన సీనియర్ పాత్రికేయులు, ఎండీ మునీర్, కరీంనగర్ కవి మెరుగు అంజయ్యలకు సభ ప్రారంభంలో నిశ్శబ్దంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు నలిమెల భాస్కర్, నగునూరు శేఖర్, బొద్దుల లక్ష్మయ్య , జూకంటి జగన్నాథం, బీవీఎన్ స్వామి, గాజోజు నాగభూషణం, గాజుల రవీందర్, బూర్ల వెంకటేశ్వర్లు, సబ్బని లక్ష్మీనారాయణ, సివి కుమార్, మాడిశెట్టి గోపాల్, యెన్నంశెట్టి కిషన్, బుర్ర తిరుపతి , ఎగ్లోజు వెంకటేశ్వర్లు, అనంత ఆచార్య, తోట నిర్మల రాణి, కందుకూరి అంజయ్య, విలాసాగరం రవీందర్ , చిత్రకారుడు అన్నవరం శ్రీనివాస్, నాంపల్లి సుజాత మెరుగొండ జనార్ధన్, మమత వేణు, వాసాల వరప్రసాద్, నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.